Downloaded From : http://www.cbseportal.com

MARKING SCHEME FOR AISSCE QUESTION PAPER (2017-18)

FOR THE Board Exams March/ April -2018

TELUGU Marks : 100

తెలుగు

Class : XII (Code : 107) Time : 3 hrs

## విభాగం – ఎ

1. ఈ క్రింది వానిలో ఒక దానికి గణ విభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయం చేయండి.

1 X 5 = 5

- గురు, లఘువుల గుర్తింపునకు – 1 మార్కు
- యతి, ప్రాసల గుర్తింపునకు – 1 మార్కు
- గణముల గుర్తింపునకు - 1 మార్కు
- ల క్షణ సమన్వయం – 2 మార్కు

I I I I U I U I I I U I U I I U I U I U

(i) పుడమి ని పెక్కు సత్కవు లు పుట్టి రిముట్టి రి సత్క విత్వపుం

**లక్షణము:**

- అక్షరములు 21 – 1/2 మార్కు
- యతి: 1-11 – 1/2 మార్కు
- ప్రాస : 2వ అక్షరము – 1/2 మార్కు
- గణములు – నజభజజజర – 1 మార్కు
- ప్రాస నియమం గలదు – 1/2 మార్కు

స ల త త ర

I I U I UUI UUI U I U

(ii) ప్రభుమేని పైగాలి పైవచ్చి నంతనే 1/2 మార్కు

త భ హ హ

UU I U I I UI UI

పాషాణ మొక్కటి పృర్శ వచ్చె

*ల క్షణములు – 1/2 మార్కు

Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

యతిమైత్రి – 1-3 వగణాల మొదటి అక్షరాలైన ప్ర- పై

ప్రా- స్ప యతిమైత్రి

1. నాలుగు పాదాలుండును
2. ప్రతిపాదానికి వరుసగా ఆరు ఇంద్రగణాలు, రెండు సూర్య గణాలు ఉం టాయి.
3. ప్రతి అర్ధ పాదంలోను ౧-౩ గణాల మొదటి అక్షరాలకు, యతిమైత్రి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉండదు.
5. ప్రాస యతివేయవచ్చు.
6. సీస పద్యానికి అనుబంధంగా ఆటవెలదిగాని, తేటగీతి గాని చేర్చాలి.

* లక్షణ సమన్వయమునకు 3 1/2 మార్కులు
* ప్రతి లక్షణమునకు 1/2 మార్కుల చొప్పున ఇవ్వవలెను.

ఎన్ని లక్షణములు వదిలి పేస్తే అన్ని 1/2 మార్కులు తీసివేయవలెను.

ఆ) క్రింది వానిలో రెండింటికి అలంకారాలను గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.

* ఆలంకారము గుర్తింపుకు – 1 మార్కు 5 x 2 = 10
* లక్షణము నకు – 2 మార్కులు
* లక్ష్య లక్షణం సమన్వయము – 2 మార్కులు

(i) <u>కళింగ యుద్ధంలో రక్తపుటేరులే ప్రవహించాయి</u>.

**<u>అలంకారము గుర్తింపు</u>** : ఇది అతిశయోక్త్యాలంకారమునకు చెందినది.

**<u>లక్షణము</u>** : ఒక్క వస్తువును నిజస్థితిని గాక అతిశయోక్తిగా వర్ణిస్తే, గోరంతలు కొండతలుగా వర్ణిస్తే అది అతిశయోక్త్యాలంకారం అవుతుంది.

**<u>సమన్వయము</u>**: కళింగ యుద్ధంలో రక్తం ఏరులై ప్రవహించి అనుట వలన, యుద్ధం బీభత్సంగా జరిగింది అని చెప్పుటకు **బదులు** రక్తము ఏరులై ప్రవహించింది అని అతియోక్తిగా వర్ణించటం వలన ఉన్న విషయాన్ని ఎక్కువగా చెప్పటం వలన ఇందులో అతియోక్త్యాలంకారం లక్షణం ఒప్పుచున్నది.

(ii) <u>చెలీ నీమృదుపాదాలు భూమిని తాకుట వలన నేమో అరుణ రాగరంజితాలైనాయి.</u>

**<u>అలంకారం గుర్తింపు</u>** : ఇది ఉత్ప్రేక్షాలంకారామునకు చెందినది.

**<u>లక్షణము</u>** : సమానధర్మాన్ని బట్టి ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించడాన్ని ఉత్ప్రేక్షాలంకారం అంటారు.

**<u>సమన్వయము:</u>** మృదుపాదాలు సహజంగానే అరుణ**రా**గ రంజితాలైనవి కాని వాక్యములో భూమిని తాకుట వలననే అరుణరాగ రంజితాలైనట్లు, ఊహించి చెప్ప**డం**జరిగినది.

(iii) **వివేకానందుడు తన ప్రసంగాలచే జగతిని జ్ఞానజ్యోతిని వెలిగించి అజ్ఞానాంధకారాన్నిపారద్రోలెను.**

**<u>అలంకారము</u>** – ఇది రూపాకాలంకారము

లక్షణము : ఉపమేయానికి, ఉపమానానికి అభేదంచెప్పిన యెడల అది రూపకాలంకాలం అవుతుంది.

**<u>సమన్వయము:</u>** జ్ఞానము అనెడి దీపం చేత అజ్ఞానం అనెడి అంధకారంను తనప్రసంగాల ద్వారా రూపు మాపి నాడు. కావున రూపకాలంకారం.

Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

2) క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించండి. 1 X 7 = 7

పదముల అర్ధములకు భావయుక్తంగా అనువాదము ఉండవలెను 5 మార్కులు

- అక్షరదోషములు ఉండరాదు 1 మార్కు
- తెలుగు భాషా పదములను మాత్రమేవాడవలెను. 1 మార్కు

సాహిత్యం ఎల్లప్పుడూ సమాజాన్ని ప్రతిబింబిస్తే అది చదవడానికి నిరాసక్తంగా మరియు పునరావృతంగా అనిపించదా? సాహిత్యం నిత్య జీవితంలో నుండి తప్పించుకోవడానికి ఒక మార్గం అయితే అది ఒక గొప్ప ఊహాజనితను తప్పక కలిగిఉండాలి. ఎందుకంటే ఊహ అనేది కష్టజనితమైన నిజజీవితంనుండి బయట పడటానికి ఒక చక్కని మార్గం. సాహిత్యం యొక్క ముఖ్యభూమికలు రెండు అయితే ఒకటి సమాజానికి మంచిని బోధించటం మరియొకటి సృజనాత్మకతను పెంపొందించటం. ఊహ మరియు వాస్తవికత అనే రెండింటి సమ్మేళనమే సాహిత్యం. సాహిత్యం ఎల్లప్పుడూ వాస్తవికతను ప్రతిబింబిస్తే అది పాఠకులకు చాలా **నిరాసక్తిని కల్గిస్తుంది.** ఎందుకంటే **మనలో కొంతమందికి సినిమా చూడాలని, సినిమా తెరను చూడాలని లేదా నాటకములను కథలను నవలలను చదవాలని అనిపించవచ్చు.**

సాహిత్యంలో ఊహాజనిత ఆలోచనలు ప్రపంచాన్ని, జీవితాన్ని రంగుల మయం చేస్తే వాస్తవికత దాన్ని ఆనాసక్తికరంగా మరియు దు:ఖమయంగా చేస్తుంది.

**పై విషయములను సృజించుట వలన మానవుని యొక్క జీవితాన్ని గూర్చి చరిత్రను గూర్చి వాస్తవికత తెలియును**

## విభాగం: బి

3. క్రింది గద్యాంశమును చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబు వ్రాయుము:

1. ప్రబంధకవులు వాస్తవానికి భిన్నంగా అనుభవంలో లేని వాటిని ఊహల్లో (కలల్లో) చూసిన వాటిని వర్ణిస్తారు. ఉదా: సరోవరంలో హంసలుంటాయని, చకోర పక్షులు వెన్నల తాగుతాయని, చాతక పక్షి వాన నీటిని మాత్రమే తాగుతుందని, స్త్రీల స్పర్శ వలన పూవులు వికసిస్తాయని ప్రబంధాలలో వర్ణించ బడుతుంది.

2. ప్రబంధాలలో కథ ఏకనాయకాశ్రయమై ఉంటుంది. ఎన్ని ఉపకథలున్నా ఏక సూత్రత ఉండాలి. దాన్నే వస్త్వైక్యత అంటారు.

3. ప్రబంధాలలో వర్ణించబడే ప్రధాన రసం, శృంగారరసం.

4. ప్రబంధకవుల రచనా, విధానం ప్రత్యేకమైనది కావ్యాదిలో కృతిపతి, పూర్వకవి స్తుతి, కుకవినింద, దైవ ప్రార్ధనలు గల అవతారికలు తప్పనిసరి.

5. ప్రబంధ కవులు ఛందస్సులో వైవిధ్యం ప్రదర్శిస్తారు. చిత్ర కవిత్వం, గర్భ బంధ కవిత్వాలపై ప్రబంధ కవులకు మోజుఎక్కువ . ప్రబంధ కవులు లౌకిక దృష్టి కలిగినవారు. ధర్మప్రచారం, నీతిబోధలు పురాణకవుల కున్నంతగా ప్రబంధకవులకు ఉండదు.

Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

# విభాగం: సి

4, క్రిందివానిలో ఏదైనా ఒక విషయాన్ని గురించి రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి.
1 X 10 = 10

- **ఉపోద్ఘాతము / నిర్వచనము సరిగా ఉన్నచో – 1 మార్కు**
- **విషయ విశ్లేషణ - 5 మార్కులు**
- **కారణములు / లాభములు - 1 ½ మార్కులు**
- **పరిష్కార మార్గాలు నివారణోపాయములు - 1 ½ మార్కులు**
- **ముగింపు - 1 మార్కు**

**(i) వ్యాసం ' దేశభాషలందు తెలుగులెస్స'**

- మాతృభాష అంటే వివరణ
- ప్రస్తుతం మాతృభాష యొక్క దుస్థితి
- ఇంటినుండి చేయవలసిన కృషి
- పాఠశాల స్థాయి నుండి చేయవలసిన కృషి
- స్వచ్ఛంద సంస్థలు, సాహితీ సంఘాలు చేయవలసిన కృషి
- ప్రభుత్వం మాతృభాష పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు.
- చివరిగా మాతృభాషయెడల, ప్రజల్లో రావలసిన మార్పు గురించి వివరణ

(ii) విద్యార్థులపై సెల్ ఫోన్ ప్రభావం

- విద్యార్థులు అంటే నిర్వచనం
- సెల్ ఫోన్ వాడకం యొక్క ఆవశ్యకత
- సెల్ ఫోన్ లాభాలు – వివరణ
- సెల్ ఫోన్ నష్టాలు – వివరణ
- యువత– సెల్ ఫోన్‌ను ఉపయోగించటం వలన **దు**ష్ప్రభావం
- తీసుకోవలసిన చర్యలు
- తల్లిదండ్రుల పాత్ర
- పాఠశాలల పాత్ర
- సైబర్ నేరాల గురించిన అవగాహన.
- తల్లిదండ్రులకు పాఠశాలల్లో – కౌన్సిలింగ్ ఏర్పాటు
- చివరిగా సెల్ ఫోనును సద్వినియోగం చేయు సూచనలలో వ్యాసం ముగించ వలయును.

(iii) శాస్త్ర విజ్ఞానం – మానవాభ్యుదయం

- శాస్త్ర విజ్ఞానం అంటే వివరణ
- శాస్త్ర విజ్ఞానం వల్ల ఎలాంటి ప్రగతిని మానవుడు సాధించాడో వివరణ.
- అమెరికా శాస్త్ర విజ్ఞానంలో సాధించటం వలన తలసరి ఆదాయంలో ఎలాదూసుకు పోతుందో వివరణం (నోబెల్ బహుమతుల పొందిన వారిలో అమెరికా వారి ప్రాధాన్యత)
- భారత దేశంలో శాస్త్ర సాంకేతికతలో జరుగుతున్న కృషి

Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

- ఇస్రో సాధించిన ఘనత, తలసరి ఆదాయం పొందటం
- సాఫ్ట్ వేర్ రంగంలో భారత ఆదాయాలు వివరణ
- శాస్త్ర విజ్ఞానంలో – ఇంకా సాధించిన వలసిన కృషి అభివృద్ధి చెందవలసిన వివరణ
- విస్వ విద్యాలయాల్లో పరిశోధనలు జరగవలసిన ఆవశ్యకత
- విద్యా వివస్థలో జరగవలసిన మార్పుల గురించి ప్రస్తావన.
- కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, బడ్జెట్ లో శాస్త్ర పరిశోధనలకు పెద్ద పీట వేయాల్సిన విషయాలు.

**(iv) మన ఆహార వ్యవస్థ:**

- భారత దేశంలో జనాభా పెరుగుదల గురించిన విషయాలు
- ఆహారోత్పత్తిలో ప్ర స్తుత పరిస్థితి
- వ్యవసాయ రంగం రావలసి ఆధునిక పద్ధతులు
- జల సంరక్షణ పద్ధతులు
- మేలిజాతి విత్తన సరఫరా
- టిస్యూకల్చర్ ని వ్యవసాయంరంగంలో ప్రవేశపెట్టుట
- కొత్త ప్రాజెక్టు లకు రూప కల్పన
- నీటి పారుదల రంగంలో ఆధునిక పద్ధతులు
- అధిక దిగుబడిని సాధించే వంగడాలు సరఫరా
- ఆహార ధాన్యల నిలవుంచటానికి శీతల గిడ్డంగుల ఏర్పాటు
- విదేశీ వాణిజ్యం, దేశీయ ఉత్పత్తుల తయారీ రంగాన్నిఅభివృద్ధి పరచటం
- రైతుల ఆత్మహత్యల నిలుపుదల, బ్యాంక్ రుణాలు అందజేత, సబ్సిడి వగైరా
- (బంజరు భూముల్ని) సేద్యపు భూభాగాన్ని అభివృద్ధి పరచటం.
- దేశ అవసరాలకు తగ్గటం ఆహారోత్పత్తిని పెంచటంగురించి,
- భారత దేశం వ్యవసాయ దేశం, వ్యవసాయం అగ్రగామిగాఅవ్వటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యలు.

## విభాగం – డి

5. క్రింది వానిలో ఒక దానికి అర్ధ సందర్భాల్ని రాయండి. 1 X 4 = 4

- కవి పరిచయం – 1 మార్కు
- సందర్భమునకు – 2 మార్కు
- భావము – 1 మార్కు

(i) ఆయన ఒకసారి తనచల్లని ప్రేళ్ళతో నామెడని మిరితే చాలు.
పాఠం: అర్రు కడిగిన ఎద్దు, రచయిత్రి, త్రిపురనేని గోపీచంద్

**సందర్భం** :– ఊరిలోకి ముసలి ఆవుల్ని, ఎద్దుల్ని కబేళాకు కొనుక్కునే **వారొచ్చారని** తెలిసిన ముసలి ఎద్దు, యజమాని తనను తప్పక వారికి అమ్మేస్తాడని భావించి, తన స్వగతం చివ**రగా** ఏమి కోలుకుంటుందో తెలిపే సందర్భంలో నిది.

Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

**భావం** : యజమాని ఎందుకు పనికి రాదని భావించి తనను వ్యాపారికి అమ్మేస్తాడని భావించింది. చివరగా ఒక్కసారి ముసలి తాత తన చల్లని వేళ్ళతో ఒక్కసారి తనను నిమిరితేచాలని, సంతోషంతో మరణానికి సిద్దంగా ఉండానని ముసలి ఎద్దు భావించదని వివరణ.

(ii) లేచి రావలసిన వాడే ఎందు కాగెనో అని నివ్వెర పాటు కలుగుతుంది.

**పాఠం:** అద్వితీయుడు అడవి బాపిరాజు

**రచయిత:** విద్వాన్ విశ్వం

**సందర్భం** : అడవి బాపిరాజు లేపాక్షి బసవయ్య శిల్పాన్ని చూసి పరవశుడై లేపాక్షి బసవయ్య లేచిరావయ్యా అన్న పిలుపుకు బసవేశ్వరుడు లేచి రావాల్సింది ఎందుకు ఆగెనో అని విద్వాన్ విశ్వం ఆశ్చర్యంతో పలికిన సందర్భం లోనిది.

**భావం:** అడవి బాపిరాజు గారు లేపాక్షి బసవయ్య శిల్ప చాతుర్యాన్ని ము గ్ధుడై, పరవసుడై ఆ బసవేశ్వరుని లేచిరమ్మని గోంత్తెత్తి అరిచినాడు. రచయిత పిలుపుకు బసవేశ్వరుడు లేచి రావాల్సిఉంది. కాని ఎందుకాగెనో అన్న ఆశ్చర్యం కలుగుతుందని పై వాక్యానికి వివరణ.

6) క్రింది వానిలో రెండింటికి సమాధానములు వ్రాయుము: 2 X 5 = 10

- రచయిత, పాఠం పేరు 1/2 మార్కు
- ప్రశ్న సందర్భమునకు 1/2 మార్కు
- విషయాన్ని సమగ్రంగా, దోషరహితంగా, వాచకము నందలి మాటలతో వ్రాసినచో – 4 మార్కులు
- క్రింది అంశాల ఆధారంగా విద్యార్థి విపులంగా సమాధానం రాయాలి.

(i) గొల్కొండ పట్టణ నిర్మాణ విశిష్టతలు తెల్పండి.

- గొల్కొండ కోట నిర్మాణం, వైశాల్య, చుట్టుకొలత, బురుజులు,
- అజంఖాన్ ఇంజనీరు ప్రతిభ
- కుతుబ్ షా గొల్కొండ నిర్మాణానికి చేసిన కృషి
- భవన సముదాయముల వివరణ
- మిద్దెలమీద తోటల ప్రస్తావన. దోడ్డ బాల్పోవ గురించి
- తాగునీటి సౌకర్యాలు వివరణ

(ii) **చిత్రకారునిగా, కళావిమర్శకునిగా అడవి బాపిరాజు ప్రత్యేకతలు** ఏవి?

- అడవి బాపిరాజు గారు గీసిన బొమ్మలు గురించి వాటిగొప్పతం
- కుంచెను కదిలించటంలో ఆయన ప్రతిభ
- లేపాక్షి బసవన్ని శిల్పకరా సంపదను బాపిరాజు గారు మెచ్చుకొన్నవారి
- రచయి**త**వారి సునిశి**త** విమర్శ. సద్విమర్శ ప్రస్తావన
- గొప్ప కళావిమర్శకుడని వివరించే ప్రయత్నం

(iii ) **చార్లీ చాప్లిన్ వ్యక్తిత్వాన్ని మీ పాఠం ఆధారంగా విశదపరచండి.**

- బాల్యంలో నటుడిగా ఎలా మారాడో తెలుపుట
- చాప్లిన్ తీసిన సినిమాల గొప్పతనం
- చాప్లిన్ వ్యక్తిత్వం గురించి వివరణ

Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

- డిక్టేటర్ చిత్ర నిర్మాణంలో ఆయన చూపిన తెగువ

7) క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు వ్రాయుము. 1 x 8 - 8

పాఠ్య పరిచయం - 1 మార్కు

విషయ నిర్వచనం – 1 మార్కు

విషయ విశ్లేషణ – 4 మార్కులు

ముగింపు – 2 మార్కులు

గమనిక : నాటిక లక్షణం తెలుసుకోకపోయినచో ఒక మార్కు తగ్గించ వలెను.

i) ప్ర: కనువిప్పు : రచయిత వట్టుకోరు ఆళ్వారు స్వామి

ఉద్దేశ్యము : విజ్ఞుడైన స్నేహితుడు దారితప్పిన ఒక మిత్రునికి కనువిప్పు కలిగించుట.

పాత్రల పరిచయం : పాత్రల పేర్లు తెల్పుట - 1 మార్కు

పాత్రల ద్వారా విషయాన్ని అవగాహన గావించుట

నేపధ్యము : పెళ్ళైనాక భార్య తెలివి తక్కువదనీ, చదువు సంధ్యలు లేని మొద్దని మరొక పెళ్ళికి తయారై కట్టుకున్న భార్యను అన్యాయం చేయడం తగదని పట్టణపు గాలి తగలి కొడుకు పట్టపగ్గాలు లేకుండా ఎగురుతుంటే కన్న తండ్రి బుద్ధి చెప్పవలసినదిపోయి కొడుకుకి వత్తాసు పలుకుట – 1 మార్కు

ఆ పరిస్థితుల్లో ఆడపిల్ల తండ్రి మనోవేదన

విషయమును విపులంగా వివరించి సమన్వయం కావించవలెను - 4 మార్కులు

ముగింపు : ఆపదలో సరైన సలహానిచ్చి జీవితాన్ని సరిదిద్దగలవాడే నిజమైన స్నేహితుడు అనే విషయాన్ని కనువిప్పు నాటిక ద్వారా గ్రహించబడినది – 1 మార్కు

ఆధునిక నాటకమైనప్పటికి నాటకీయత విలువలు కలిగిన పాఠ్యాంశమిది.

ii) "ఎక్కడి గొంగళి అక్కడనే " నాటికలో అవినీతి తీరు తెన్నుల్ని పేర్కొనండి.

కవి పరిచయం : అంతటి నరసింహం.

విషయ విశ్లేషణ : ప్రభుత్వ కార్యాలయాల్లో నెలకొన్న అవినీతి వ్యవస్థను తెలుపుతూ పరిశ్రమ డిప్యూటి డైరెక్టర్ ఆఫీసులో జరుగుతొన్న అవినీతిని తెలియజేయటం. హాస్య భరిత వ్యంగ్యంగా సాగిన రచనా విధానం.

పాత్రల పరిచయం : సంభాషణ తగిన విధంగా విశ్లేషించుట.

వివరణ : పరిశ్రమల శాఖ డిప్యూటి డైరెక్టర్ గారి కార్యాలయంలో క్రింది సిబ్బంది వేతివాటం గురించి, పాత ఆఫీసర్ ను ఎలా ఇబ్బంది పెట్టింది. తన మాట వినని ఆఫీసరును ఎలా ఇబ్బందులు పెట్టేవారో లంచాలు ఎలా తీసొకునే వారో తెలుపుట. వేలం పాటలో ఆఫీసు వస్తువులను చౌకగా కొట్టేసిన విధం.

ముగింపు : పరిశ్రమలశాఖ ఆఫీసులో క్రింది సిబ్బంది వ్ల పనులు జరగటం లేదని, ఎక్కడి పనులు అక్కడే ఉంటున్నాయి కావున నాటిక నామధేయం చక్కగా సరిపోయిందని నిరూపించాలి.

8) ఈ క్రింది దానిలో ఒకదానికి పరిచయం గావించి అన్వయ క్రమంతో ప్రతిపదార్థం వ్రాసి తాత్పర్యాలను పేర్కొనుము. 1 x 8 = 8

౧) **ప్రతి పదార్థం** :

కవి పరిచయం = 1 మార్కు.

సందర్భం, అన్వయక్రమం – 1మార్కు

ప్రతిపదార్థాలు – 5 మార్కులు

భావానికి – 1 మార్కు

కవి పరిచయము : ఈ పద్యం శతలేఖినీ సురత్రాణ అనే బిరుదు పొందిన చరిగొండ ధర్మన రచించిన చిత్ర భారతం అనే ప్రబంధం నుంచి గ్రహించబడిన శ్రీ కృష్ణసత్య – పారిజాతం అనే పాఠ్యభాగంలోనిది.

సందర్భం : శచీదేవి చేసిన అవమానమునకు బాధపడుతున్న సత్యభామ స్థితిని వర్ణిస్తున్న సందర్భంలోని పద్యమిది.

Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

అన్వయక్రమం : మదిన్ ఈసును కోపమున్, వహించి వులోమజ వేడిమాటకై గాసిలి, మేన, సొమ్ములడిపిన క్రన్నులన్, క్రమ్మెడు, నీటన్, చందనంబు, ఓ నరిలంగన్ + చేసి, శిరము, ఒయ్యన, వంచి, కపోలపాళిపైన్, చే, సమకొల్పి, ఒక్క+ఎడన్, చింతిలు చుండెదు అంతలోపలన్.

**ప్రతిపదార్థం :**

మదిన్ – మనసులో

ఈసును – ఈర్ష్యనూ

కోపమున్ – కోపాన్నీ

వహించి – పొంది

పులోమజ – శచీదేవి

వేడిమాటకై – కఠినమైన మాటలకు

గాసిలి – బాధపడి

మేన – శరీరం పై ఉన్న

సొమ్ములుడిపి – ఆభరణాలను తీసివేసి

కన్నులన్ – కళ్ళల్లో

క్రమ్మెడు – ఉబకే

నీటన్ – నీటి ధారలు

చందనంబు – శరీరంపైన గల గంధాన్ని

ఓనరిలంగన్ + చేసి – కరిగించగా

శిరము – తలను

ఒయ్యన – కొంచెం

వంచి – వంచి

కపోలపాళిపైన – చెక్కిలి చివరన

చే - చేయి

సమకొల్పి – నిల్పి

ఒక్క + ఎడన్ – ఒకవైపున

చింతిలుచుండెడు నంతలోపలన్ – దు:ఖిస్తూ ఉండగా ( ఉండెను)

**భావం** : శచీదేవిచే అవమానించబడిన సత్యభామ శరీరంపైన ఆభరణాలను తీసివేసి కొంచెం తల వంచి చెక్కిలి పై చేయి పెట్టుకొని దు:ఖిస్తున్నదని కవి చెప్పెను.

**వ్యాకరణం** : చందస్సు – ఉత్పలమాల

అలంకారం – స్వభావోక్తి

**(ii) ప్రతిపదార్థం** :

**కవి పరిచయం** : కవి సార్వభౌమకు బిరుదాంకితుడైన మహాకవి శ్రీనాథునిచే విరచతమైన 'హరవిలాసం' నుండి గ్రహింపబడిన 'స్పర్ధ' అను పాఠ్యాంశంలోనిది.

**సందర్భం** : శివుడు అర్జునునిలో తనలో పోరునకు తలపడమని తెలుపుమన్న సందర్భంలోని పద్యమిది.

**అన్వయక్రమం** : ఏమోఘ, నా హృదయం, నిన్ను గని, ఇట్లే, భామ సన్నిధిన్ చాపమందు, అసమై, ఉబ్బుచున్నయది, నీ బాహా ప్రతాపంబు, నిస్సీమంబేని, ఒక కొంతసేపు, ఇచటన్, ఉజ్జృంభించి, రాజేయుమా, నీ మీదన్, నిశిత, నానా, క్రూర, నారాచముల్, న్ని గుడింపుము.

Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

**ప్రతిపదార్థం** :

| | | |
|---|---|---|
| ఏమో | – | ఏమిటో |
| నీ హృదమం | – | నీ మనసు |
| నిన్నుగని | – | నిన్ను చూచి |
| ఇట్లే | – | ఈ విధంగా భామసన్నిధిన్ |
| చాపమందు | – | బాణ ప్రయోగమునందలి |
| అసమై | – | కోర్కెతో |
| ఉబ్బుచున్నయది | – | ముచ్చట పడుతున్నది |
| నీ బాహా | – | నీ బాహుబల |
| ప్రతాపంబు | – | పరాక్రమము |
| నిస్సీమంబేని | – | అంతులేనిదైతే |
| ఒక కొంతసేపు | – | ఎంతో కొంత సమయం |
| ఇచటన్ | – | ఇక్కడ |
| ఉజ్జృంభించి | – | విజృంభించి |
| రాజేయుమా | – | ప్రదర్శించి చెలరేగుమా ! |
| నామీదన్ | – | నాపై |
| నిశిత | – | వాడియైన |
| నానా | – | వివిధములైన |
| క్రూర | – | భయంకరమైన, జాలిలేని |
| నారాచముల్ | – | ఇనుప బాణములు |
| నిగుడింపుము | – | ఎక్కుపెట్టుమా! |

**భావము** : అదేమిటో గానీ, నిన్నుచూచినచో ఈమె (చెంచెత) సన్నిధిలో నా హృదయము బాణ ప్రయోగము నందు కోరికతో, ఉత్సాహపడుతున్నది. నీ బాహుబలము అంతులేనిదైతే కొంతసేపు ఇచట విజృంభించి నాపై నిశితబాణ పరంపరను ప్రయోగింపుము.

**వ్యాకరణం** : మ.స.జ.స.త.త.గ శార్దూలము

9) క్రింది వానిలో ఒక దానికి అర్థసందర్భమును వివరింపుము $1 \times 4 = 4$

సందర్భం : కవిపరిచయం – 1 మార్కు

సందర్భం – 2 మార్కులు

భావము – 1 మార్కు

(i) **కవిపరిచయం** : తెలుగు వచన కవిత్వానికి మూలస్తంభమైన కుందుర్తి ఆంజనేయులు రచించిన నగరము లో వాన అనే పాఠ్యాంశంలోనిది.

సందర్భం : నగరంలో కురిసే వాన స్వభావాన్ని వర్ణిస్తున్న సంధర్బంలోని వాక్యమిది.

భావం : అవసరం లేనప్పుడు అప్పులు సుళువుగా ఇచ్చిన షావుకారు వలె నగరంలోని ప్రజలకు అవసరం లేక పోయిన కుండపోతగా వర్షము కురిసిందని భావం.

(ii) **కవిపరిచయం** : సుద్దాల హనుమంతు రచించిన పల్లెటూరి పిల్లగాడా నుంచి గ్రహించబడినది.

సందర్భం : పశువులు కాచే పాలబుగ్గల జీతగాడు ఆటవిలోని బ్మడ్డపై కూర్చుని కన్నీరు కారుస్తున్న అతని దు:ఖానికి కారణాలు అన్వేషిస్తూ కవి పలికిన పలికులివి.

భావం : నీకు అండగా వుండవలసిన పాలికాపు నిన్ను కొట్టాడా

Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

10. క్రింది వానిలో ఒకప్రశ్నకు జవాబు వ్రాయుము. 1 x 8 = 8

కవి పరిచయం : 1 మార్కు,

(i) వానాకాలంలో నగర జీవితంలో ఎదురయ్యే సమస్యలు పరిష్కారమార్గాలు- 5 మార్కులు,

(ii) పేరాలుగా విభజించి మరియు ముగింపు వ్రాయవలెను. 2 మార్కులు,

**కవి పరిచయం** : కుందుర్తి ఆంజనేయులు రచించిన నగరంలో వాన అనే పాఠంలోనిది - 1మార్కు

**ఉద్దేశ్యం** : వాన స్వాభావాన్ని దాని దయాదక్షణ్యాలను తెలుపుట - 1 మార్కు

**విషయ విశ్లేషణ** - 1 మార్కు

- నగర దర్శనకు భాగ్యం భావించుట.
- మధ్య తరగతి ప్రజలు ఎక్కువ. వీరు గొడుగు కొనుటకు స్థోమత లేకుండట్, గోనె సంచి కప్పుకొనుట మోటుగా భావించుట.
- నగర ఉద్యోగస్థుల అవస్థను వివరించుట.
- బడిపిల్ల వానితో ఆడే ఆట.
- పేదల పట్ల జాలి
- నాజూకు నాగరీకుల బాధలు
- వర్షపు వికటాట్టహాసం, వీటిని వివరించుట.

**ముగింపు** : అద్దాల వంటి నగర సిమెంట్ రోడ్లపై తమ ప్రతిబింబాలను చూసుకొంటూ మురిసిపోయే వర్షపు వర్ణన కవి హృదయం నాకు నచ్చినది - 1 మార్కు

(ii) శ్రీ కృష్ణా సత్యా పారిజాతం

**కవి పరిచయం** : చరిగొండ ధర్మన

**ఉద్దేశ్యం** : కల్పిత ప్రబంధ పరిచయం గావించుట.

శ్రీ కృష్ణుడు సత్యభామ అలకను తీర్చి తన ఘనతను వాటుకొన్న విధం.

**విషయ విశ్లేషణ** : అమరావతి లో సత్యభామకు జరిగిన అవమానం ఇంద్రుని భార్య శచీదేవి చేసిన పరాభవం. సత్యభామ అలక. శ్రీ కృష్ణుడు నందన వనం పై దండెత్తి పారిజాత వృక్షాన్ని పెకలించి సత్యభామ అలకను తీర్చిన విధం. తన పగకు ప్రతీకారం తీర్చుకొన్న విధం వివరించుట.

**ముగింపు** : బలవంతులను అవమానిస్తే జరిగే పరిణామాలను విశ్లేషించుట. శ్రీ కృష్ణుని శక్తి సామర్థ్యాలు ముల్లోకాలకు తెలియుట.

11) క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయుము. 1 x 8 = 8

(i) ప్ర: నాటకాలు

నిర్వచనం : 1 మార్కు వివరణ - 1 మార్కు రకాలు - 1 మార్కులు

నాటక సమన్వయం - 4 మార్కులు. ముగింపు - 1 మార్కు = 8 మార్కులు

ముగింపునందు లేఖకుని అభిప్రాయం అనివార్యం.

నిర్వచనం : " కావ్యానాం నాటకం రమ్యం " – 1 మార్కు

నన్నయ వాఙ్మయానికి ముందే నాటక సాహిత్యం కలదు. పాత్రల ద్వారా కథాంశము తెలియచేయునది.

వివరణ : నాంది, ప్రస్థావ్న సూత్రదారుని ఆధ్వర్యంలో కొనసాగును. పాత్రల ఔచిత్యంను సంభాషణా చాతుర్యముతో నాటక ప్రాశస్త్యం ఏర్పడును - 1 మార్కు

కావ్యము నాటకం రమ్యం అన్నను నాటక ప్రక్రియ చెప్పుకో తగ్గ ప్రాచుర్యం లేకపోవడనికి కారణాలు.

- రంగస్థలం లేకపోవుట
- కావ్య రచనకు ఉన్న ప్రోత్సాహం నాటక రచనకు లేకపోవడం.
- నటులకు సంఘంలో గౌరవం లేకపోవడఒ మొదలుగునవి.

Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

రకాలు : పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకాలు, సాంఘిక నాటకం ద్వారా సామాజిక మార్పుకు తోడ్పడును.

రకాల సమన్వయం : సంఘు దురాచారాలను ఎలుగెత్తి చాటి, రూపుమాపుటకు తోడ్పడును - మార్కులు

ఉదా: I) గురిజాడ వారి కన్యాశుల్కం ఆనాటి సంఘు దురాచరమైన కన్యాశుల్కాన్ని రూపుమాపుటకు ఉపయోగపడుట.

౨) కందుకూరి వారి బ్రాహ్మణ వివాహం, పాను గంటి కంఠాభరణం మొ వాటినే ప్రయోగాత్మక నాటకాలుగా అభివర్ణించవచ్చును.

నాటక సమన్వయము : ఇవి భావ వైవిధ్యతకు, రచనా ప్రయోగం, ప్రదర్శన ప్రయోగంగా వెలువడినవి. దేశభక్తి, పురాతన సంఘు సంస్కరణాత్మకంగా నిలుచును. ప్రజల్ని చైతన్యవంతులు చేయుటకు ఉపకరణములు - మార్కులు

ముగింపు : నాటకంలో ప్రత్యక్ష అనుభవం కలుగును ప్రేరణకు ఉపయుక్తమగును. నవరసానుభవం కలుగును - మార్కు.

(ii) ప్ర: శతకం

నిర్వచనం - 1 మార్కు మకుటం నిర్వచనమునకు - 1 మార్కు

రకముల - 1 మార్కు, లక్షణాలు - మార్కులు, ప్రయోజనం - 1 మార్కు

భక్త మార్గముతో అన్వయించుట - 4 మార్కులు = 8 మార్కులు

నిర్వచనము : శతకం అనగా నూరు కాని అంతకంటే ఎక్కువ కాని పద్యాలు ఉండవలెను.

మకుటము : పద్యమున చివర ఉండునది. ఇది పద్యమునకు అందమును ఉచ్చును. మకుటము చివర పదముగాను, అర్థపాధముగాను, ద్విపాదముగాను, పూర్ణ పాదముగాను ఉండును.

కర్త తన భావాలని ఏ పద్యమునకు ఆ పద్యమునందే కూర్చును కనుక వీటిని ముక్తకాలు అందురు.

ప్రయోజనము : ౧) సంఘు దురాచారాల నిర్మూలనకు పాటుపడేసి.

౨) సంఘురీతి, నీతి తెలుపును.

౩) మానవ ధర్మాలను, ఆచరించవలసిన రీతులను తెలుపును.

భక్త మార్గమునకు పాటు పడిన శతకకర్తల్ : కంచర్ల గోపన్న ధూర్జటి మొ; వారు

రకాలు :

భక్తి శతకాలు : నారాయణ శతకం , కాళహస్తీశ్వరశతకం దాశరధీ శతకం మొదలుగునవి.

భక్తి మార్గం : అనుసరణకి ఉపకరించునట్లు వ్రాసిరి.

లక్షణాలు :

- ఉన్నతమైన వ్యక్తిత్వం అలవడుట.
- ధర్మసంస్థాపనకు ఉపకరించుట.
- ఇంద్రియ నిగ్రహాన్ని పెంచుట.
- భక్తిని పెంపొందించుట.
- భక్తి మార్గంతో ఏదైనా శతక పద్యాన్ని సమన్వయించ వలెను.

12 ) క్రింది వానిలో రెండింటికి జవాబివ్వండి. 2 x 4 = 8

పరిచయం - 1 మార్కు , విశిష్టత - 1 మార్కు రచనాశైలి వివరణ - 2 మార్కులు

**కవి పరిచయం** : పెద్దన వివరములు తెలుపుట - 1 మార్కు

**రచయిత పరిచయం** : విశిష్టత : 1 మార్కు

- అష్టదిగ్గజాలలో అగ్రగణ్యులు
- గజారోహణ, గండపెండేరం తొడిగించుకొనుట వంటి సత్కారాలతో పాటు ఆంధ్ర సాహితీలోకంచే ఆంధ్ర కవితా పితామహునిగా బిరుదును ఆర్జించిన సాహితీ కేసరం.

Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

- రాయల మనోరధానుసారం ఆంధ్ర సరస్వతీ విహారంనకు అనువైన ప్రబంధ ఉద్యానవన నిర్మాణానికి నాంది పలుకుట.

రచనాశైలి : 2 మార్కు

- " అల్లసాని వారి అల్లిక జిగిబిగి" అను నానుడికి అక్షరరూపమును ఇచ్చిన ప్రబంధ కవి.
- ఈ పద్యములు అన్నియు వర్ణనలకు ప్రతీకలు
- సమాస బంధం లేని పద గాంభీర్యం
- ఉద్వేగంలేని శీఘ్రగమనం
- పేలవత్వంలేని స్వభావికత
- వీటికి మచ్చుతునకగా నిలిచిన ప్రబంధం మనుచరిత్ర.

**కవి పరిచయం** : తిరుపతి వెంకట కవులు : రచనా శైలి, జనన విషయాలు వ్రాయాలి.

- వీరు ఇద్దరు
- దివాకర్ల తిరుపతి శాస్త్రి
- చెళ్ళపిళ్ళ వేంకశాస్త్రి

వీరిద్దరూ ఒక తల్లి బిడ్డలు కాకపోయినా తెలుగు సాహితీమతల్లి కన్న బిడ్డాలుగా మిగిలిపోయిరి. వీరి చర్యలు, వాదోపవాదాలు తెలుగు భాషా చరిత్రలో అజరామరంగా నేటికే దర్శనమిస్తున్నది.

**విశిష్టత – రచనా శైలి :**

- వారు అశువుగా పర్యాలు వ్రాసేవారు
- ఒకసారి వ్రాసి పర్యాలను మళ్ళీ వాటిల్లో తప్పులు ఏమన్నా ఉన్నాయా అని తిరిగి చూసే అలవాటేలేని వారు.
- కవిత్వంలో మాధుర్యం, సాకుమార్యం లాలిత్యాలతో పాటు పౌరుషం కుడా ఒక పాలు కనబడును.
- వీరి కవిత్వం ప్రాచీన కవిత్వానికి భరతవాక్యం నవీన కవిత్వానికి నాంది అని విమర్శకుల అభిప్రాయం.
- పాండిత్య ప్రకర్షలేనివారు కూడా కవులుగా రచయితలుగా నిలబడేట్లుగా తమ రచనలును సమకూర్చి పెట్టిన ఘనత తిరుపతి వెంకటకవులదే.

(iii) రాయప్రోలు సుబ్బారావు

**రచయిత కాలం** : రచనా శైలి గురించి వివరణ

- ఆధునిక శైలికి ,
- భావ కవితా శాఖకి ఆచార్యులుగా భీజం పడిన కాలం.
- బాల్యం : రాయప్రోలు రచనలు. అనువాదాలు, స్వతంత్ర్య కావ్యాలు, లక్షణ కావ్యాలు. జన్మభూమి గేయం ప్రస్తావన
- జాతీయ కవిగా రాయప్రోలు రాష్ట్రావతరణకు పిలుపునిచ్చిన వైతాళికుడిగా రాయప్రోలు
- సాంఘీక ఆచారాల పట్ల పాశ్చాత్య వ్యామోహాల పట్ల కలత వెందిన వారు రాయప్రోలు మొదలగు విషయములను పొందు పరచవలెను.

Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE